తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

Epaper : WWW.tharangalu.comEpa

ఎడిటర్ : రద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

22 జనవరి 2025

సంపుటి : 210

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# విలువలతో కూడిన జర్నలిజం తరంగాలు దినపత్రిక సొంతం







## నూతనసంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ప్రతినిధి, 21జనవరి, తరంగాలు**

సమాజంలో నిత్యం చోటు చేసుకుంటున్న ప్రతి అంశాన్ని ప్రజలకు ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న తరంగాలు దినపత్రిక,విలువలతో కూడిన జర్నలిజం తన సొంతంగా పని చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారికేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేతుల మీదుగా తరంగాలు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పత్రికలు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వానికి చేరవేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అప్పుడే ప్రజల మన్ననలు పొందుతాయని అన్నారు.తరంగాలు దినపత్రిక ద్వారా ఎడిటర్ నాగరాజు ప్రభుత్వ సంక్షేమ పథకాలను,ప్రజా సమస్యలను తెలియపరిచే విధంగా కృషి చేస్తున్నారని అనతి కాలంలోనే ప్రజల మనసులను చురగొన్న తరంగాలు దినపత్రిక భవిష్యత్ లో మంచి స్థానంలో నిలుస్తుందని అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్రాంతి జ్యోతి దినపత్రిక ఎడిటర్ ఐత ప్రవీణ్ కుమార్, వాస్తవం దినపత్రిక వర్ధన్నపేట ఆర్సి ఇంచార్జి సట్ల అనిల్, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్,వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్,తుమ్మల రవీందర్,భూక్యా శ్రీలత,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు చిదుముల్ల భాస్కర్, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,నాయకులు నాంపల్లి రవీందర్,శ్రీపాది సతీష్,తీగల సునీత,పాక సుజాత,లింగం రజిత రెడ్డి,మడత ప్రశాంత్ గౌడ్,గుంటి కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రఘ్యం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

22 జనవరి 2025

సంపుటి : 210

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





## రాహుల్ , ప్రియాంకలు శక్తి స్వరూపులు

- ఒకరు యువశక్తి....మరొకరు మహిళా శక్తి
- కీర్తించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

బెంగళూరు,

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలను ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శక్తి స్వూరుపులగా కొనియాడారు. ప్రియాంక 'స్త్రీ శక్తి'కి, రాహుల్ గాంధీ 'యువ శక్తి'కి చిహ్నాలుగా పేర్కొన్నారు. కర్ణాటకలోని బెళగావిలో నిర్వహించిన 'గాంధీ భారత్' కార్యక్రమంలో పాల్గొన్న ఖర్గే ప్రసంగించారు. 'స్వాతంత్ర్య పోరాటయోధులు కిత్తూరు -మిగతా 2 లో



# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

## తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం

- కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు
- అమెజాన్, యూనిలీవర్, స్కై రూట్ ఏరోస్పేస్, సిఫి టెక్నాలజీస్ ప్రతినిధులతో నేడు రేవంత్ భేటీ
- పలు ఒప్పందాలు చేసుకొనే అవకాశం

హైదరాబాద్,తరంగాలు

కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ -మిగతా 2 లో



## కుంభమేళాలో వివిపిల తాకిడి

- ఫిబ్రవరి 5న మోడీ రాక
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు

న్యూఢిల్లీ,తరంగాలు

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు -మిగతా 2 లో



## జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా సంక్రమణ చట్టం రద్దు
- బాధ్యతలు చేపట్టిన ట్రంప్ కీలక నిర్ణయం

వాషింగ్టన్,

అమెరికా గడ్డపై పుట్టినంత మాత్రాన ఇక అమెరికా పౌరులు కారు. వారి తల్లిదండ్రులు అమెరికన్లు అయితేనే వారు అమెరికన్లు అవుతారు. అక్కడికెళ్లి పిల్లలను కనేయడం ద్వారా వారిని ఆ దేశ పౌరులను చేసే చట్టానికి ట్రంప్ చెల్లుచీటీ పలికారు. వలస వచ్చిన వారికి అమెరికా -మిగతా 2 లో



## పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

- ప్రజా వ్యతిరేకతకు ఇదే నిదర్శనం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,

ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మీ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా -మిగతా 2 లో

## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు..

# వంచన రాజ్యం

- రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిది
- రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలు
- రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది
- కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్
- ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,తరంగాలు

ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి -మిగతా 2 లో



## యువత జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ

- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు
- ఘాటు విమర్శలు చేసిన రాహుల్

న్యూఢిల్లీ,

భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు నమోదవుతున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. పేపర్ లీక్‌లను యువత హక్కులను కాలరాసే ఆయుధంగా కాషాయ పార్టీ -మిగతా 2 లో

## ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్

- ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి
- చలపతి సహా పలువురు అగ్రనేతలను మట్టుబెట్టిన బలగాలు
- నక్సల్స్ లేని భారత్ దిశగా అడుగులు అంటూ అమిత్ షా ట్వీట్

రాయపూర్,తరంగాలు

ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ప్రధాన మావోయిస్టులు ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నారు. -మిగతా 2 లో



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**-సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ**
**-ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామని చెప్పే దళారులను నమ్మకండి**
**-ఇటుక బట్టీలు బ్రిక్స్ కంపెనీలు ఇతర కమర్షియల్ భూములకు రైతు భరోసా వర్తించదు**
**-వలస ఆదివాసీలకు విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పిస్తాం**
**-మద్దుకూరు గ్రామసభలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/జనవరి 21 (తరంగాలు):** సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. మంగళవారం చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు ఆహార భద్రత(రేషన్) కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. ఇటుక బట్టీలు బ్రిక్స్ తయారీ కంపెనీలు ఇతర కమర్షియల్ భూములకు రైతు భరోసా వర్తించదని ఆయన తెలిపారు. ఎవరైతే తిరిగి మళ్లీ ఆ భూముల్లో వ్యవసాయం చేస్తారో అప్పుడు వారికి కూడా రైతు భరోసా కల్పిస్తామన్నారు. అదే విధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహాలు అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని వచ్చే దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. వలస ఆదివాసీల అభివృద్ధి కోసం విద్యా వైద్యం ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. ఆదివాసీలు పోడు పేరుతో అడవులు నరక వద్దని, నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, తాసిల్దార్ బి.సంధ్యారాణి, ఎంపీడీవో బి. అశోక్, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 21(తరంగాలు) ఖమ్మం :** పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని గ్రామ సభల వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా స్దానిక పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం పలు గ్రామ సభలు సందర్శించి స్దానిక బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ హెచ్ ఓ లు,సెక్టార్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని మంచుకొండ,మధిర నియోజకవర్గం పరిధిలోని నాగులవంచ,పాలేరు నియోజకవర్గం పరిధిలోని మధులపల్లి గ్రామ సభలను సందర్శించి ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఏదైన సమస్యలకు వెంటనే హాజరు కావాలని ఆదేశించారు.

# జమాతే ఇస్లామి హింద్ ఆర్థిక సహాయం





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 21(తరంగాలు):** కొత్తగూడెం మండలంలోని రామవరం 2 ఇంక్లైన్ ఏరియాకు చెందిన బాలిక సారియా ప్రమాదవశాత్తు వేడి నీటిలో పడి తీవ్రంగా గాయపడింది. ఆ చిన్నారికి వైద్యం ఖర్చుల కోసం రుద్రంపూర్ జమాతే ఇస్లామి సభ్యులు మంగళవారం 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న సాటి మనిషికి సహాయం చేయడమే నిజమైన దైవభక్తి అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా జమాతే ఇస్లామి హింద్ విద్యా, వైద్యం కోసం సహాయం అందజేస్తుందని తెలిపారు. నిరుపేద కుటుంబానికి దాతలు ఎవరైనా వైద్యం కోసం సహాయం చేయాలని అనుకుంటే సంస్థ సభ్యులను సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సేవా విభాగం కార్యదర్శి రహీం, సభ్యులు అబ్దుల్ నజీర్, హఫీజ్, రబ్బానీ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక.

**-జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభలో, ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి.**
**-అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు**
**-వేపాలసింగారం ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న.**
**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 21, తరంగాలు** పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ మండలం వేపాలసింగారం గ్రామం లో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్ డి ఓ శ్రీనివాసులు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్ధిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.

**రైతు భరోసా....**

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. వేపాలసింగారం గ్రామం లో సాగు చేయని భూములని 15:12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

ప్రజపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో నమోదు అయి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని ఈ గ్రామం లో 93 మందిని గుర్తించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**నూతన రేషన్ కార్డులు**

రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన 648 దరఖాస్తులను సిబ్బంది సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందని ఈ గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల జాబితా ను వివరించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**ఇందిరమ్మ ఇల్లులు**

ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తు లు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మందితో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 మందితో మరో జాబితాతో ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేకపోయినా,ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారు. నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 163 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 63 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 134 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించిన తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జి పి ప్రత్యేక అధికారి మౌనిక, ఏ పి ఓ శైలజ,సివిల్ సప్లై డి టి నాగేందర్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి ఉత్తమ్ తోనే సాధ్యం

**-డిసిసి ఓబీసీ చైర్మన్ శెట్టి రామచంద్రరావు**



**హుజుర్ నగర్,జనవరి21,తరంగాలు** సూర్యాపేట జిల్లా మేళ్లచేర్వు మండలం రేవురు గ్రామం గంగపాలెంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు ద్వారా మంజూరు చేసిన సీసీ రోడ్డులను సూర్యాపేట జిల్లా డీసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ శెట్టి రామచంద్రరావు పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాత్రమే హుజూర్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని,జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని,రేవూరు గ్రామం ఇంకా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు,అరమాస శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీ బొమ్మ కంటి కొండలు,విప్పకుంట్ల సుధాకర్ రెడ్డి, సాధం సత్యనారాయణ, పసుపులేటి హనుమంతురావు,రంగా లక్ష్మి నారాయణ, సీతారామయ్య, సాధం కోటయ్య, బొమ్మకంటి బ్రహ్మయ్య, కొమ్ము కొండయ్య, మాజీ ఎంపీటీసీ డొక్కా శంబయ్య, మేగడ సీతయ్య, జూనేబోయిన అచ్యుంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలు

**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో మంగళవారం రోజు నుండి ప్రజాపాలన గ్రామ సభలు ప్రారంభించారు. ఈ ప్రజాపాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి చేయడం కోసం ప్రభుత్వం వారి ఆదేశానుసారం గ్రామ సభలు ఏర్పాటు చేయడం




జరిగింది. గ్రామ సభలలో భాగంగా మొదటి రోజు మంగళవారంనాడు కొన్ని గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. లింగరాజుపల్లి, సర్వేపల్లి, రాయిపల్లి, ఉప్పలపహాడు, మోదుగుబావిగూడెం గ్రామాల్లో గ్రామ ప్రత్యేక అధికారులు, సర్వేనిర్వహణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఏఫ్ఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆయాగ్రామాల ప్రజలు గ్రామ సభల్లో పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 21(తరంగాలు) ఖమ్మం :**
గురుకులాల్లో ప్రవేశాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని,ఫిబ్రవరి 1 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్ మీడియం గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్. ఖమ్మం, పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశాలు,రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానించినట్లు,ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1 లోపు కుల,ఆదాయ సర్టిఫికెట్,ఆధార్ కార్డు,బర్త్ సర్టిఫికెట్, ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని,ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు https://tgcet.cgg.gov.in నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రపంచ మానవాళి విముక్తి ప్రదాత లెనిన్....


**-సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి21(తరంగాలు)**
ప్రపంచ మానవాళి విముక్తికై కృషిచేసి ప్రపంచంలోనే తొలి సోషలిస్ట్ రాజ్యాన్ని సాధించిన మహా నాయకుడు విముక్తి ప్రదాత లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్ లో ఐవి లెనిన్ 101వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి కొనసాగిన దోపిడీని తుదముట్టించి సమ సమాజాన్ని నిర్మించాడని ఆయన సేవలను కొనియాడారు. మార్క్స్ శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఆయన అమల్లోకి తీసుకు వచ్చారని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి సంపద ప్రజలందరికీ సమానంగా అందించాలని ఆకాంక్షించారని అన్నారు. లెనిన్ భారత స్వాతంత్ర ఉద్యమాన్ని కూడా బలపరచారని అన్నారు. ప్రపంచ శ్రామిక ప్రజలందరికీ సకల సౌకర్యాలు అందించాలని, అది సోషలిస్టు వ్యవస్థలో సాధ్యమని లెనిన్ భావించారని అన్నారు. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, మేకన పోయిన శేఖర్, వీరబోయిన రవి, నాయకులు అవిర అప్పయ్య, వెలుగు మధు చేగువేరా, కంచు గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జలయజ్ఞంలో భాగంగా
# అడ్లూర్ చెరువులోకి నీరు

**ఆలేరు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు**



**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):**
జలయజ్ఞంలో భాగంగా అశ్వరాయపల్లి ప్రాజెక్ట్ నుండి నీరు సుమారు వారం రోజులుగా టంగుటూరు గ్రామ మల్లన్న చెరువుకు నీరు కాల్వద్వారా వచ్చి నిండి చెరువు అలుగు పోస్తూ మంగళవారం రోజు శారాజిపేట గ్రామ అడ్లూరు చెరువులోకి నీరు రావడంతో గ్రామ ప్రజలు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నకి శారాజిపేట గ్రామ ప్రజలు, రైతులు,యువజనులు ధన్యవాదాలు తెలియచేసారు.

# మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయండి

**-అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి**
**-మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి**




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 21(తరంగాలు):**
ఖమ్మం :కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళల ఖాతాల్లో నెలకు రూ.2,500 జమ చేసే మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఎడబ్ల్యూ అనుబంధం) జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ తగినన్ని బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు.తెలంగాణ మహిళా సమాఖ్య ఖమ్మంజిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఏపూరి లతాదేవి మాట్లాడుతూ మహిళల పట్ల ఇప్పటికి వివక్ష సాగుతుందన్నారు.ప్రభుత్వ పథకాలు మొదలు రక్షణ వరకు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. ఇంటా బయట రక్షణ లేని పరిస్థితి నెలకొన్నదని కోల్కతాలో వైద్యురాలిపై అత్యాచారం చేసిన వ్యక్తికి మరణ శిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు.మహిళలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సత్వరం నెలకు రూ.2,500 మహిళల ఖాతాల్లో జమ చేయాలన్నారు.భూమి లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని,అర్హత కలిగిన వారందరికీ రేషన్కార్డులు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.మహిళా సమాఖ్య నిర్మాణ మహాసభలను ఫిబ్రవరి మొదటి వారం నుంచి ప్రారంభించనున్నట్లు లతాదేవి తెలిపారు. ఫిబ్రవరిలో గ్రామ,మండల మహాసభలను పూర్తి చేస్తామని మార్చి మొదటి వారంలో జిల్లా మహాసభలు జరుగుతాయని లతాదేవి తెలిపారు.ఈ సమావేశంలో మహిళా సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షురాలు తాటి నిర్మల, ప్రమీల,రజిత,మమత,సరోజినమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చీకటి కార్తీక్ సామాజిక సేవలు అందించాలి





**-ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**
**-కార్తీక్ కు ఘన సన్మానం అభినందనలు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/ జనవరి 21(తరంగాలు):**
చీకటి కార్తీక్ సమర్థత సేవ తత్పరత గల డైనమిక్ యువ నాయకుడని భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సోదరుడు చీకటి కార్తీక్ సేవా గుణంతో ముందుకు సాగాలని అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. మంగళవారం చుంచుపల్లి మండల పరిధిలో ఉన్న గల పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆచార్య డాక్టర్ మద్దెల నూతనంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికైన చీకటి కార్తీక్ ను పూల బొకేలను అందించి గజమాలను వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ నేటి యువత పెడమార్గానపడి సర్వం చెడి నిర్వీర్యమవుతున్నదని అనుబంధాలు అనురాగాలు బాధ్యతలు సామాజిక స్పృహ లేకుండా డ్రగ్స్ కు మందుకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో చైతన్యం కలిగించి వారిని సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత కూడా చీకటి కార్తీక్ కు ఉన్నదని పేర్కొన్నారు. కార్తీక్ తనకు అత్యంత సన్నిహితుడని పేర్కొన్నారు. రాజకీయంలోనూ ఇటు సామాజిక సేవలోనూ నిరంతరం సేవలు అందిస్తున్నారని, అందువలననే ప్రతిష్టాత్మక జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవి చీకటి కార్తీక్ ని వరించిందని తెలిపారు. ప్రతిష్టాత్మక పదవి ద్వారా కార్తీక్ సేవలు పేద వర్గాలకు అవసరత ఉన్న వాళ్లకు బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడాలని చెప్పారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆచార్య డాక్టర్ మద్దెల అభిలషించారు. కార్తీక్ కు ఈ పదవి రావడంలో ఆశీర్వదించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకి, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయికి ఆచార్య డాక్టర్ మద్దెల కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో సన్మాన గ్రహీత చీకటి కార్తీక్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు, రైల్వే బోర్డు మెంబర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వై.శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ళమురళి, నాగేందర్ త్రివేది,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతోటి పాల్, ఎస్. కె మసూద్, కనుకుంట్ల శ్రీను, మెగా వాసు, పూనెం శ్రీను, పిల్లి జ్ఞాని ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు రోజుల ప్రజాపాలన గ్రామ సభను ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ప్రారంభిచారు. మంతపురి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంబంధింత అధికారులు పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో మొదటి రోజు మంతపురి,ఆలేరు పట్టణంలోని మొదటి వార్డులో,రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో నిర్వహించే ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు






ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు. గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నాము అన్నారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నరు. ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి. ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం. ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని, మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం. గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

**-రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల**


**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 21(తరంగాలు) ఖమ్మం :**
రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు ఏర్పాటు చేసింది.అందులో భాగంగా మొదటిరోజు మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం రైతు వేదిక వద్ద గ్రామ సభ ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రైతు శ్రేయస్సుకే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని,రెండు లక్షల



ఒకే దఫా రుణమాఫీ,రైతులు పండించే సన్న బియ్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్,ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా,భూమిలేని పేద రైతులకు 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను చేపట్టిందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు,రేషన్ కార్డులు మంజూరు,ఉచిత విద్యుత్ వంటి పథకాలను చేపట్టిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ తిరుపతిరావు, ఎండిఓ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీ ఓ నారాయణ, ఏపీఎం రాంబాబు, కార్యదర్శి సాయిరాం, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, నందానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నాయకులు కోండం పుల్లయ్య, బానోత్ బాలాజీ నాయక్, కందుకూరి రాము,పైడిపల్లి మహేష్, దారా చిరంజీవి, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

## మనబడి పిలుస్తుంది శీర్షికకు స్పందించిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కుల్ల యాకాంతం

**-విద్యార్థులకు టై,బెల్ట్ ల నిమిత్తం 7000 రూపాయలు విరాళం**



**వర్ధన్నపేట ప్రతినిధి ,21జనవరి, తరంగాలు :**
మనబడి పిలుస్తుంది శీర్షికకు వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం స్పందించారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్నతీకరణలో భాగంగా పాఠశాల పూర్వ విద్యార్థి వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం విద్యార్థిని,విద్యార్థులకు 100 జతల టై,బెల్టు,బ్యాడ్జిలు బహుకరించడానికి రూపాయలు 7000 ఫోన్ పే ద్వారా ఉపాధ్యాయుడు భూక్య హరిలాల్ కు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,ఆప్ కమిటీ,విద్యార్థులు యాకాంతం,వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు.

# ఇంగ్లీష్ తో ఆత్మ విశ్వాసం పెంపొందించే కృషి చేయాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఇంగ్లీష్ భాష టీచర్స్ ఒలంపియాడ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 21(తరంగాలు) ఖమ్మం :**
ఇంగ్లీష్ తో విద్యార్థుల ఆత్మ విశ్వాసం పెంపొందించే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిపిఆర్సి భవనంలో జరిగిన జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో ముఖ్య అతిధిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో రాణిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు.చరిత్రలో జరిగిన అనేక అద్భుత విషయాలను ప్రజలకు అందిస్తున్న మాధ్యమం భాష అని,అందుకే భాషల్లో రాణిస్తే ఇతర సబ్జెక్టు లలో కూడా విషయ పరిజ్ఞానాన్ని తేలికగా నేర్చుకుంటారని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి ఉపాధ్యాయులు వారికి విద్యను అందించాలని,తద్వారా వారిని తరతరాల పేదరికం నుండి బయటపడేలా చేయాలని అన్నారు.ఇంగ్లిష్ లో ఆత్మ విశ్వాసంతో సంభాషణలు చేసేలా అందరూ ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులకు ఉపయోగపడేలా సబ్జెక్టు ఫోరం లు అనేక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ఆ రకంగా మంచి కార్యక్రమం నిర్వహించిన ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఖమ్మం వారిని అభినందించడమే కాకుండా, కార్యక్రమం నిర్వహణకు తోడ్పాటు అందించిన 26 మంది ఆంగ్ల ఉపాధ్యాయులను కలెక్టర్ స్వయంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంత అద్భుతంగా ఆంగ్లం లో ఉపన్యాసం ఇవ్వడం స్ఫూర్తివంతంగా ఉందని,ఇదే రకమైన ఆత్మ విశ్వాసం భవిష్యత్ లోనూ కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ ప్రతిభ ను మరింత మెరుగు పరచుకోవాలని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరాశర్మ, డిసిఇబి సెక్రటరీ నారాయణ,సిఎంఓ రాజ శేఖర్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కంపూడి జగదీష్, బత్తిని రామనాదం గౌరవ సలహాదారు కె.శ్రీనివాసరావు, ట్రెజరర్ సువర్ణ ప్రసాద్, భాస్కర్ నెల్లూరి నాగేశ్వర్ రావు, షఫీ, ముజీబ్, అప్రు, శ్రీను, వసంత, శారద, ఆశ,శ్రీదేవి, జయరాజు, శంకర్,శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపాడు గ్రామానికి ఐదు లక్షల సిసి మంజూరు

**ఎమ్మెల్యే బీర్ల కి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు**




**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపాడు గ్రామం ఆలేరు అభివృద్ధి దాత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలన్న సహకారంతో ఆత్మకూరు(ఎం) మండలం పల్లెపాడు గ్రామంలో ఐదు లక్షల సిసి రోడ్డు మంజూరు చేసినారు. కావున అట్టి రోడ్డును పల్లెపహాడ్ తాజా మాజీ సర్పంచ్ సుబ్బురువెంకన్న కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఇట్టి రోడ్డు సాంక్షన్ చేసిన ఆలేరు ఎమ్మెల్యేకి పల్లెపాడు ప్రజల తరపున మరియు పల్లెపాడు కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదములు తెలిపారు.

## సంగీ సిద్ధిరాములు భౌతిక దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో మంగళవారం రోజు సంగీ సిద్ధిరాములు భౌతిక దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మందడి రామకృష్ణారెడ్డి మరియు మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి..



**పరకాల జనవరి 21 తరంగాలు**
పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం తేదీ 26-01-2025 నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు కొత్త సంక్షేమ పథకాలు 1) తెల్ల రేషన్ కార్డులు జారీ 2) ఇందిరమ్మ ఇళ్లు మంజూరు 3) రైతు భరోసా పథకం 4) ఆత్మీయ భరోసా ఈ పథకాలకై లబ్ధి దారుల దరఖాస్తులు స్వీకరణ తేదీ 24-01-2025 శుక్రవారం రోజున 9,10,11,21 వార్డులకు సంబంధించిన దరఖాస్తులు ఎంపీపీ ఎస్ స్కూల్ మాదారం యందు. దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. కావున మాదారం కాలనీ ప్రజలు పైన తెలుపబడిన పథకాలకు అర్హులైన అందరూ దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటనలో తెలుపబడింది. పథకం ఏదైనా అర్హులందరికీ అందేలా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బూతు కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని లబ్ధి దారులకు మరియు అధికారులకు సంహాకరించాలని మంద నాగరాజు కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తాం

**పరకాల మున్సిపల్ చైర్ పర్సన్**




**పరకాల జనవరి 21 తరంగాలు**
మంగళవారం రోజున పరకాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మొదటి రోజు ప్రజా పాలన ప్రభుత్వ పథకాల వార్డులు 5,6,7,8,18,19,20 సభలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత హాజరు అయ్యారు చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. ఈ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి అందేలా చూస్తామని ఇది నిరంతర ప్రక్రియని రేషన్ కార్డుల పేరు లేని వాళ్ళు దరఖాస్తు చేసుకోవాలని వీరికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని ప్రజా పాలన ప్రభుత్వ దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పరకాల మున్సిపల్ కమిషనర్ కె సుష్మ, కౌన్సిలర్స్ దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, గొర్రె స్రవంతి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ, పరకాల మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ ఎండి షబ్బీర్ ఆలీ, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, పరకాల ఎమ్మార్వో ఏ వెంకట భాస్కర్, ఆర్ ఐ దామోదర్, అగ్రికల్చర్ ఏ ఈ ఓ శైలజ, మున్సిపల్ ఆర్వో రఘు, మున్సిపల్ ఆర్ ఐ రవి, మెప్మా టి ఎం సి టి సతీష్, హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్పీలు, వార్డ్ ఆఫీసర్స్, అలాగే ఏడు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినోత్సం జరుపుకున్న బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు ఏనుత్తుల వంశీకృష్ణ




**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు ఏనుత్తుల వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆలేరు తాజామాజీ శాసన సభ్యురాలు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల బిఆర్ఎస్వీ కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్ మరియు వాలందాస్ పవన్ కళ్యాణ్ నాగుల ప్రదీప్ ఏనుత్తుల బన్నీ నరేష్ తదితరులు ఉన్నారు.

## పదవి కాలం ముగిసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్లబ్ కమిటీనినే మళ్లీ యధావిధిగా ఎన్నిక



**తొర్రూర్ జనవరి 21 తరంగాలు న్యూస్**

తొర్రూర్ మండల పరిధిలోని హరిపిరాల గ్రామంలో గల అంబేద్కర్ యూత్ క్లబ్ ఏర్పడి రెండు సంవత్సరాలు పదవి కాలం పూర్తయిన సందర్భంగా ఉన్న కమిటీ నే మళ్లీ యధావిధిగా ఎన్నిక చేయడం జరిగిందని అంబేద్కర్ యూత్ క్లబ్ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యక్షులు తలారి అశోక్ ప్రధాన కార్యదర్శి తలారి మధువన్, కోశాధికారులు టి.మురళి టీ.నరేష్,డి.చంటి, ఉపాధ్యక్షులుటి.సాయికుమార్, టి.వెంకటేష్ సహాయ కార్యదర్శిలు టి.విష్ణువర్ధన్, డి.అజయ్,ఎం.అరుణ్ కుమార్ క్రీడ కార్యదర్శులు బి.అరవింద్,పి. సుధీర్,పి.వెంకటేష్, టి.సునీల్ సంస్కృతిక కార్యదర్శులు టీ.అనిల్, టీ.మధుకర్, పి.బాలరాజు, లైబ్రరీ కార్యదర్శిలు టీ.అభిలాష్,టీ. శ్రీకాంత్ న్యాయ సలహాదారులు యాకంబ్రం గౌస్ ప్రచార కార్యదర్శి టీ.సైదులు గౌరవ సలహాదారులు కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. కమిటీ మూల కారణం స్వచ్ఛందంగా పేదవారికి సహాయం చేయడం ప్రతి సంవత్సరం పదవ తరగతి నుండీ పన్నెండవ తరగతి వరకు మంచి మార్కులు వచ్చిన వాళ్లను ప్రతి సంవత్సరం శాలువాలతో అభినందించడం జరుగుతుంది..ఇందులో భాగంగా కమ్యూనిటీ హాల్లో ప్రతిరోజు సాయంకాల సమయంలో స్కూల్ చెప్పిన పాఠాలను హోమ్ వర్క్ రాపించడం చదివిపించడం చెప్పడం జరుగుతుంది..

## మోటకొండూరు నూతన ఎస్సైని శాలువాతో సత్కరించిన సిపిఐ నాయకులు



**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంకు నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామంలోని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి గాదగాని మాణిక్యం మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు గ్రామ శాఖ సహాయ కార్యదర్శిజవిలికపల్లి గణేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కరుణి రఘునాథరాజు బుగ్గ శ్రీశైలం మాజీ ఎంపీటీసీ బుగ్గ పర్వతాలు వంగపల్లి మహేందర్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన శాశ్వత ధర్మకర్త మరుమముల సదాశివుడు వంగపెల్లి కోపరేటివ్ బ్యాంకు మాజీ డైరెక్టర్ బోలగని లక్ష్మీనారాయణ పాల్గొని ఎస్ఐని శాలువులతో సత్కరించారు.

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చి సంవత్సరం ప్రకటనలతో కాలయాపన చేస్తుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, తెల్ల రేషన్ కార్డులు అంటూ తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి గ్రామ సభల పేరుతో ప్రభుత్వం ముందుకు వస్తుందని అన్నారు. ప్రతి ఇంటికి 2500/రూపాయలు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు, 6 గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి, స్థానిక ఎన్నికల్లో దిగాలని అన్నారు. బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బీసీలకు సమాధానం చెప్పాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ అందించకుండా కాలేజీలు మూసేసిన గాని ప్రభుత్వానికి చలనం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన సమాధానం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు.

## సాధన మానసిక వికలాంగుల కేంద్రంను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారలీగల్ వాలంటీర్





**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, టేకుల సోమవారం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల కేంద్రాన్ని మంగళవారం రోజు( తేదీ: 21/01/2025 నాడు) భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంబంధించిన పారా లీగల్ వాలంటీర్ అయినటువంటి కానుగంటి శ్రీశైలం, బత్తుల గణేష్, కురిమేటి యాదయ్యలు కలిసి సందర్శించి సాధారణ తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఈ కేంద్రంలో పడమటి సురేఖ-మధుసూదన్ రెడ్డిలు ఫౌండర్లుగా ఉంటూ సంస్థను నిర్వహిస్తున్నట్టు గుర్తించామని అన్నారు. ఇందులో మొత్తం 25 మంది ఉన్నట్లు అందులో మగవారు 16 మంది, ఆడవారు 9 మంది ఉన్నట్లు, వీరందరూ పుట్టుకతోనే మానసిక వికలాంగులు అయినట్లుగా తెలియజేశారు.ప్రస్తుతం తనిఖీ చేసిన రోజున 13 మంది కేంద్రంలో ఉన్నారు. మిగిలిన 12 మంది వారి కుటుంబ సభ్యులు వారి బంధువులు, తెలిసినవారు సంక్రాంతి పండుగకు ముందుగా వారు వ్రాతపూర్వకంగా సమాచారం ఇస్తూ తీసుకెళ్లినట్లు తెలియజేశారు. మొత్తం 25 మందికి సంబంధించినటువంటి వారి పేర్లు, వారి యొక్క వయస్సుతో సహా వివరాలు సేకరించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా మొత్తం 25 మందిలో ఒక్కరికి మాత్రమే ఆధార్ కార్డు కలిగి ఉన్నారు. మిగిలిన 24 మందికి ఎటువంటి అడ్రస్ ప్రూఫ్ లేవు. ఈ 25 మందిలో ఒక్కరికి మాత్రమే పెన్షన్ వస్తుంది. మిగిలిన వారికి ఆధార్ కార్డు లేనందున ఎటువంటి పెన్షన్ లభించడం లేదు. ఈ మానసిక వికలాంగ కేంద్రంలో ఇక్కడ ఉన్నటువంటి ఆశ వర్కర్లు గాని, ఏఎన్ఎంలు గాని, ఈ గ్రామానికి సంబంధించినటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండిగాని ఎవరు తనిఖీలు చేసినట్లుగాని, వీరి భాగోలు కనుక్కొని ఆరోగ్య పరిస్థితులు కనుక్కున్నట్లుగాను ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని అన్నారు. అక్కడ ఉన్నటువంటి ఇన్చార్జిలను వివరణ కోరగా వాస్తవంగా వారెవరు ఇక్కడికి రారని తెలియజేశారు. ఈ కేంద్రానికి ఇన్చార్జిగా గోపతి మీనాక్షి, కనుమతిరెడ్డి జ్యోతి అనే వీరిద్దరూ నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రానికి ప్రతివారం మంగలి వారు వచ్చి వారిని పరిశుభ్రంగా ఉంచే విధంగా కటింగ్, గడ్డం చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. చాకలి వారు వచ్చి వారం వారం దుస్తులను శుభ్రం చేస్తున్నట్లు తనిఖీలో గుర్తించడం జరిగిందని అన్నారు. వీరికి ఇక్కడ భోజన సదుపాయాలు టాయిలెట్స్ స్నానపు గదిలో అన్ని రకాలుగా వసతులు కల్పిస్తూ పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందని వారు తెలిపారు.

## దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

### -కె వి పి ఎస్

**పాలేరు ఆర్సీ 21జనవరి (తరంగాలు).**




తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని గజ్జల వెంకటయ్య భవనంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం. మండల జనరల్ బాడీ సమావేశానికి, సోమపొంగు రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ , మాట్లాడుతూ అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అధికారం చేపట్టి సంవత్సరం దాటిన ఇంతవరకు పురోగతి లేదని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అన్ని ప్రభుత్వ శాఖల్లో దళిత వాడల అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి ,అభివృద్ధి చేయాలని కోరారు. మండలంలో 40 ఏళ్ల క్రితం నిర్మించిన పెంకుటిల్లు శిథిలావస్థలో ఉన్నాయని, ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్లు అర్హత కలిగిన దళితులందరికీ ఇవ్వాలని, లేని ఎడల పెద్ద ఎత్తున దళితులను సమీకరించి ఆందోళన పోరాటాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. అనంతరం సంఘం మండల కమిటీ నిర్మాణం జరిగింది. తిరుమలయపాలెం గ్రామానికి చెందిన సంఘం మండల అధ్యక్షులుగా సోమ పొంగు రాము హైదారాసాయిపేట గ్రామానికి చెందిన దాసరి మహేందర్ . కార్యదర్శి గా.సంఘం మండల కమిటీ సభ్యులుగా ఆ 16 మందిలో ఎన్నుకోబడింది జరిగింది. ఫిబ్రవరి 9న జరగబోయే కెవిపిఎస్ పాలేరు నియోజకవర్గ డివిజన్ సదస్సును జయప్రదం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను, నాగటి సురేష్ , గోపోజు రవి, పల్లి రమేష్ ,బొజ్జ ముత్తయ్య, నేల మరి ఉప్పలయ్య ,భాష పొంగు మధు ,కొమ్మ ఎంకన్న, కొమ్ము నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..

## కార్మికుల సమస్యలు పట్టించుకోవాలి




**కేసముద్రం,జనవరి 21, (తరంగాలు)**

కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఏఐసిటియు ముఖ్య నాయకుల సమావేశం బొల్లోజు రామ్మోహన చారి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు మ్యారేజ్,డెలివరీ,డెత్ క్లైములు దరఖాస్తులు చేసుకొని 8 నెలల కాలం గడుస్తున్నా లబ్ధిదారులకు ఇంతవరకు డబ్బులు రాకపోవడం మూలంగా వారు ఆర్థికపరంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సంక్షేమ బోర్డు నుండి ఇంతవరకు ఎందుకు వారి అకౌంట్లో డబ్బులు జమ చేయకుండా కాలయాపన చేయడం తగదని అన్నారు.కార్మిక శాఖ బాధ్యతలు ముఖ్యమంత్రి వద్ద ఉన్నందున దీనిని సీఎం పరిశీలించాలని కోరారు.లేనియెడల లబ్ధిదారుల పక్షాన ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధారావతు రమేష్,వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలోని ప్రభుత్వ పథకాల దరఖాస్తులను వెల్లడించిన

### ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు




**పరకాల జనవరి 21 తరంగాలు**

మంగళవారం రోజున పరకాల మండల పరిధిలోని మల్లక్కపేట, హైబోత్ పల్లి, అలియాబాద్ లక్ష్మీపూర్ గ్రామాలలో లలో గ్రామ సభలు ప్రశాంతంగా ముగిసినట్లు యంపిడీఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. రైతు భరోసా కొరకు హైబోత్ పల్లి లో 6 అలియాబాద్ లో ఒకటి, ఇందిరమ్మ ఇండ్ల కొరకు మలలక్ పేటలో 17, హైబోత్ పల్లి లో 28 అలియాబాద్ లో 22 లక్ష్మీ పూర్ లో 14 ఆత్మీయ భరోసా కొరకు మల్లక్ పేటలో 23 హైబోత్ పల్లి 28 అలియాబాద్ 22 లక్ష్మీపూర్ 14 ఆహార కొరకు మల్లక్ పేటలో 66 హైబోత్ పల్లి లో 28 అలియాబాద్ లో 14 లక్ష్మీపూర్ లో 20 నూతనంగా దరఖాస్తులు సమర్పించినట్టు యంపిడీఓ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె వెంకటనారాయణ గ్రామ సభలు పరిశీలించారు. సంబంధిత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్.ఐ లు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజల పాల్గొన్నారు.

## బాయర్ కంపెనీ వయెగో క్షేత్ర ప్రదర్శన.



**నడికూడ జనవరి 21 తరంగాలు**

పరకాల నియోజకవర్గం నడికుడ మండలంలోని ధర్మారం గ్రామ శివారులో రామకృష్ణాపుర్ గ్రామ సర్పంచి 12 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో మొగిపురుగు ఉదృతంగా ఆశించడంతో బాయర్ కంపనీ వయెగో మందును పిచికారి చేయడం జరిగింది. ఈ మందు మొగిపురుగును సమర్థవంతంగా నివారిస్తూ వరి పైరు పచ్చగా ఏపుగా పెరిగి ఆరోగ్యవంతమైన పిలకలతో చూడముచ్చటగా ఉందని ఈ వరి పంట క్షేత్రమును చూసిన వివిధ గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మందు పని చేసే విధానం గురించి బాయర్ కంపెనీ ప్రతినిధి సీసీమ్ శివేష్ కుమార్ రెడ్డి రైతు సోదరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల పరిధిలోని గ్రామాల రైతులు కంపెనీ ప్రతినిధులు మండల కిరణ్ పిల్లెల శివసాయి రేవంత్ రెడ్డి పాల్గున్నారు.

# గ్రామ సభల్లో అధికారులను నిలదీస్తున్న ప్రజలు







**-ఉమ్మడి కేసముద్రం మండలం గ్రామసభలలో గందరగోళం**
**-గ్రామ సభలలో పాల్గొన్న అధికారులను నిలదీస్తున్న నిజమైన లబ్ధిదారులు**
**-సభలో పాల్గొన్న ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం**
**-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగాయి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు**
**-ఆత్మీయ భరోసాలో అనేకమంది పేర్లు గల్లంతు కావడంతోమండిపడుతున్న ప్రజలు**
**-రేషన్ కార్డ్ ఎంపిక ప్రక్రియలో అర్హులకు అన్యాయం జరుగుతుందంటూ అధికారుల నిలదీసిన ప్రజలు**

**కేసముద్రం,జనవరి 21, (తరంగాలు)** ప్రజాపాలనలో ఇల్లు లేని పేద ప్రజలకు ఇల్లు కట్టిస్తామని ఆనాడు ప్రజాపాలన సభలలో ప్రజలకు ఇచ్చిన మాట కానీ నేడు ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకు చెందకుండా ఇల్లు ఉన్న వారికే ఇల్లు కేటాయింపు ప్రక్రియ జరుగుతుందని ఇల్లు రాణి పేద ప్రజలు అధికారులను నాయకులను నిలదీసిన సంఘటనలు సోమవారం జరిగిన పలు గ్రామాలలోని గ్రామసభలలో చోటుచేసుకుంది. నిజమైన ఇల్లులేని పేద ప్రజల జాబితా కాదని ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యం గానే కనిపిస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇండ్లు ఉన్న వారికి ఒకే కుటుంబంలో చెందిన రెండు నుంచి మూడు ఇండ్లు సాంక్షన్ చేశారని ఈ ప్రక్రియలో చాలా గద్దర్గోళం చోటుచేసుకుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నాయకులు ఇప్పటికైనా నిజమైన లబ్ధిదారులను పేద ప్రజలకు చెందాల్సిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా సర్వే చేసి పేద ప్రజలకే చెందేలా ప్రక్రియ చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అర్హత ఉన్న పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తుల స్వీకరణ

**-ఎమ్మార్వో మంగ,ఎంపీడీవో శ్రీనివాస్, ఎం పి ఓ నరేష్**



**మఠంపల్లి జనవరి 21, తరంగాలు** మఠంపల్లి మండలంలోని పలు గ్రామాలలో ప్రజా పాలన -గ్రామ సభలు నిర్వహించారు. పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని మఠంపల్లి ఎమ్మార్వో మంగా, ఎంపిడిఓ శ్రీనివాస్ ఎంపీ ఓ నరేష్, ఏవో పీ .శ్రీనివాస్, అన్నారు . మంగళవారం మఠంపల్లి మండలం, భీమ్లా తండా లో ఎమ్మార్వో మంగా, తుమ్మల తండా గ్రామపంచాయతీలో ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ గ్రామసభ, దొనబండ తండా, కాల్వపల్లి తండా, పాత దోనమన తండా , అల్లిపురం లో ఏవో పి శ్రీనివాస్ గ్రామ సభలు నిర్వహించారు. లాలితండా గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో స్పెషలాఫీసర్ జయ శ్రీకాంత్ తో కలిసి ఎంపీడీవో డి నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి వారి అభిప్రాయాన్ని స్వీకరించడానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాలుగు పథకాలు అర్హత ఉండి, పథకం వర్తించని ఎడల మరల దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భూమిలేని వ్యవసాయ కూలీలు అర్హులని, జాబ్ కార్డు కలిగి ఉండి 2023 - 24 సంవత్సరాలలో 20 రోజులు పని దినాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ పథకం లబ్ధి పొందని వారు అర్హత ఉంటే మరల దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకుని, ఇప్పుడు రేషన్ కార్డ్ రాని వాళ్ళు కూడా దరఖాస్తు చేయవచ్చని, అలాగే ఇందిరమ్మ ఇల్లు రానివారు, స్థలం కలిగి ఉండి, నిరుపేదలైన వారు దరఖాస్తులు చేసుకోవచ్చని, రైతు భరోసా పథకం భూమి కలిగి ఉన్న ప్రతి రైతుకు 12 వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని, భూమి ఉన్న ఉన్న ప్రతి రైతు దరఖాస్తు చేసుకోవచ్చని ఏఈఓ రమ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కాంతి ఏపీఎం సౌజన్య కార్యదర్శులు ఉమా ,కవిత, పునేశ్వరి, నరేష్ , నరేందర్ ,నాగరాజు ,రామకృష్ణ ,ఫీల్డ్ అసిస్టెంట్ లు, ఆశా వర్కర్ లు, సి సి విజయ్ కుమార్, అంగన్వాడీ టీచర్ లు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించండి.

**-గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు.**
**-ఆన్లైన్లో వ్యాపారంలో చేరి మీ కింద ఏజెంట్లను చేర్పించి లాభాలు పొందండి అనే మాయమాటలు నమ్మవద్దు.**
**-దీని వెనుక ఆర్థిక నష్టం జరిగే అవకాశం ఉంటుందని గుర్తించండి. అత్యాశకు పోవద్దు.**
**-గొలుసుకట్టు వ్యాపారం చేస్తూ ప్రజలను మోసం చేసిన విషమైన పోలీసు చొరవతో జిల్లాలో రెండు కేసులు నమోదు చేశాం.**
**-సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా**




**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 21, తరంగాలు** గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని, నిత్య సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేసిన విషమై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులను చైతన్య పరిచి ఫిర్యాదులు తీసుకుని జిల్లాలో రెండు కేసులు నమోదు చేశాం అని ఎస్పీ గుర్తుచేశారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారని. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని, సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతార ని, భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారు అని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారనీ, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం అన్నారు. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయనీ, ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే అని, ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలనీ, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దనీ, మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, వాట్సప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే నగదు తిరిగి పొందే అవకాశం ఉంటుందనీ, జిల్లా లో సైబర్ సెక్యూరిటీ సెల్ నిర్వహిస్తున్నమన్నారు. జిల్లా సైబర్ సెక్యూరిటీ సిబ్బంది పని చేస్తున్నారు అని ఎస్పీ అన్నారు.

# గిరిజన తాండల అభివృద్ధి కి సహకరించండి




**మఠంపల్లి, జనవరి 21, తరంగాలు** పీపుల్ ఫోరమ్ అఫ్ నేషనల్ భారత్ సెవెక్ సమాజ్ గవర్నమెంట్ అఫ్ ఇండియా ఆల్ ఇండియా ఆర్గనైషన్స్ న్యూ ఢిల్లీ చైర్మన్ మంగళవారం సూర్యాపేట జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు నవీన్,సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అల్లిపురం మాజీ ఎంపిటిసి లక్ష్మి భరత్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది మా గిరిజన తండాలను మీ సంస్థ ద్వారా జీవనోత్పాతి కల్పించే విధంగా దిశ నిర్దేశం చేయాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ వసంత రెడ్డి. నాగచైతన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలికి పోయేకూలీ కుటుంబానికి ప్రభుత్వం నుంచి కఠిన తరమైన నిబంధన ఎందుకు?

**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఉపాధి హామీ కూలి పనికి పోయే కూలి కుటుంబానికి ప్రభుత్వం ఒక కఠిన తరమైన నిభందన పెట్టింది. కుటుంబ సభ్యులలో ఎవరి పేరు మీద అయినా ఒక్క గుంట భూమి ఉంటే సంవత్సరానికి 12 వేయిలు పథకానికి అనర్హులు అంటున్నారు. మరి పది, ఇరవై ఎకరాల భూస్వామికి ఎకరాకు 12000ఐ10=1,20,000=00 అక్షరాలా లక్ష ఇరవై వేయిలు దేనికి ఇస్తున్నారు? ఇంకో పది ఎకరాల భూమి కొనుక్కోవడానికా? గత ప్రభుత్వం చేసిన తప్పిదమే ఈ ప్రభుత్వం చేయవద్దని పేద ప్రజలు వేడుకుంటున్నారు. ప్రతిదీ పేద వాడి దగ్గరకు వచ్చే సరికే కష్ట తర నిభందనలు ప్రభుత్వం ఎందుకు అమలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రములో ఒక గుంట నుండి ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల మంది చిన్న సన్న కారు రైతులు ఉన్నారు. మరి ఇంత మంది ఆత్మీయ భరోసా స్కీంకు దూరం అయితే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎవరికీ చెందుతుంది? మెజారిటీ ప్రజలు ఎకరం లోపు ఉన్నప్పుడు వీరికి 12000 స్కీం అమలు చేయవచ్చు కదా? మరి పెద్ద రైతులకు లక్షలు, లక్షలు ఇచ్చేస్తున్నప్పుడు రాని నిబంధన ఇప్పుడు ఎందుకు? ఆలోచన చేయండి పాలకులారా!

## రాష్టస్థాయి ఆంగ్ల ఒలంపియాడ్ కు ఎంపికైన కూనూరు విద్యార్థిని శ్రావ్య



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 22,(తరంగాలు):** జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆంగ్ల ఒలంపియాడ్ పోటీలో పాల్గొన్న కూనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పీ శ్రావ్య తొమ్మిదవ తరగతి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు కె రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శ్రావ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**-డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్**





**తరంగాలు జనవరి 21 చెన్నారావుపేట** వైద్య సిబ్బంది ప్రభుత్వ కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ నిలువ ఉంచే రిఫ్రిజిరేటర్ ను పరిశీలించి చంటి పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. ఫార్మసీలో ఎప్పటికప్పుడు మందుల నిల్వలను చూసుకొని ఇండెంట్ పెట్టీ తెప్పించాలని ఫార్మసీస్టును ఆదేశించారు. సిబ్బంది కూడా సమయపాలన పాటించాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, వైద్య సిబ్బంది ఉన్నారు.

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper

## ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు





**కేసముద్రం,జనవరి 21, ( తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ , భుఖ్య మురళి నాయక్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి, మరియు కాట్రపల్లి, గ్రామానికి చెందిన. లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , టీపీసీసీ సభ్యులు గుగులోత్ దసురు నాయక్,కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కదిరి సురేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, జల్లే యాకాంబరం, అరిగే విజేందర్, సకినాల మల్లేష్, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్, తదితరులు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైకుంఠధామం నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ

### మాటల ప్రభుత్వం కాదు - చేతల ప్రజా ప్రభుత్వ...ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.





**మహబూబాబాద్ బ్యూరో జనవరి 21 (తరంగాలు)** మున్సిపల్ పరిధిలో 9వ వార్డ్ శనిగపురం గ్రామంలో వైకుంఠధామం ప్రారంభోత్స మరియు సీడీఫ్ నిధులతో మంజూరైన సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసినా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గ్రామాంలో ఉన్నటువంటి సెంట్రల్ డివైడర్ తో పాటు మన సెంటర్ లైటింగ్ కూడా అతి త్వరలో ప్రారంభమవుతోంది అన్నారు.నేషనల్ హైవే మరియు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కూడా ఇక్కడ నుండే వెళ్తున్నది కాబట్టి ఈ ప్రదేశాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్ర రావు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, స్థానిక కౌన్సిలర్ హరి సింగ్,వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలకు మరో అవకాశం




**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి21,తరంగాలు** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీమ్స్ అర్హులైన ప్రతి ఒక్కరికి పదకాలు అందించాలన్న ఉద్దేశంతో కొత్తగా ధరఖాస్తూలను మళ్లీ చేసుకోవడానికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లాలో మంగళవారం గ్రామ, వార్డ్ సభలు నిర్వహించగ మొత్తం 475 గ్రామ పంచాయితీలు ఉండగా 142 గ్రామ సభలు, 05 మున్సిపాలిటీ పరిదిలోని 141 వార్డులలో 35 వార్డ్ సభలను అధికారులు నిర్వహించారు. గ్రామ సభలలో 357 మంది రైతు భరోసా కొరకు, 4593 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు, 4221 మంది కొత్త రేషన్ కార్డుల కొరకు, 4418 మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తూ చేసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన వార్డ్ సభలలో 50 మంది మంది రైతు భరోసా కొరకు, 07 గురు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు, 676మంది కొత్త రేషన్ కార్డుల కొరకు, 717 మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తూ చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 407 మంది రైతు భరోసా కొరకు, 4600 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు, 4897 మంది కొత్త రేషన్ కార్డుల కొరకు, 5135 మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తూ చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిదారుల ఎంపిక

-లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లేదు...
-నిలదీస్తే ఎదురుదాడి
-మేము రాజకీయ నాయకులం కాదు-ఆఫీసర్లము
-ఆందోళనలో ప్రజలు



**తరంగాలు/సంగెం** అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో అది అమలు జరగటం లేదని అనర్హులకే ప్రభుత్వ పథకాలు అన్నట్టుగా ఉందని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని మొండ్రాయి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని, ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ స్పెషల్ ఆఫీసర్ రమేష్ గ్రామపంచాయతీ కార్యాలయం లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు దరఖాస్తు, నిరంతరం చేసుకోవచ్చని అన్నాడు ఈ పథకాలకు సంబంధించిన ముసాయిదాను స్పెషల్ ఆఫీసర్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ చదివి వినిపించారు. ఆయా పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ముసాయిదా ను గ్రామ సభ ఆమోదం పొందిన తరువాత అర్హుల జాబితా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యదర్శి చదివిన నివేదిక అనంతరం గ్రామసభకు హాజరైన కొందరు వ్యక్తులు పథకాల ఎంపికలో పారదర్శకతలేదని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని నిలదీశారు దీనికి స్పందించిన స్పెషల్ ఆఫీసర్ రమేష్ నిలదీసిన వారిని బెదిరిస్తూ మేము రాజకీయ నాయకులం కాదు మేము ఆఫీసర్లను మాతో జాగ్రత్తగా మాట్లాడండి. మేము ఎప్పుడు ఇక్కడే ఉండి మీకు పనులు చేసేది మేమే, ఇక్కడ ఉన్న వాళ్ళందరూ గెజిటెడ్ ఆఫీసర్లమేనని, పరోక్షంగా మమ్ములను నిలదీయ వద్దని హెచ్చరికలు జారీ చేశారు.అనంతరం ప్రభుత్వం రాసి ఇచ్చిన స్క్రిప్టును స్పెషలాఫీసర్ చదువుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించిన తదుపరి వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్తమే రైతు భరోసాగా ఒక ఎకరాకు ఆరువేల రూపాయలు విడతల వారిగా విడుదల అవుతాయని పేర్కొన్నారు.ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. నాలుగు ప్రభుత్వ పథకాల కోసం ముసాయిదాలో పేర్లు లేనట్లయితే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని వివరించారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన రిజిస్టర్లు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రజల వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపించి పథకాలు అందే విధంగా సూచిస్తామని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ చదివిన స్క్రిప్టులో ఏ ఒక్కటి ప్రజలకు అర్థం కాకపోవడంతో అయోమయంలో దిక్కుతోచని స్థితిలో ఎవరిని ఏమీ అడగాలో? ఎవరు సమాధానం చెప్తారో ?తెలియక వెనుతిరిగారు. ప్రజల నుంచి ఎదురుదాడి అయ్యే సందర్భంలో స్పెషల్ ఆఫీసర్ ఈ సమావేశం ఇంతటితో ముగిసిందని గ్రామపంచాయతీ ఆఫీసులోకి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు రమేశ్, దినేష్ , ఏ ఈ ఓ రాజేందర్, మాజీ సర్పంచ్ గూడ కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి






-సిఐటియు ఆధ్వర్యంలో పాదయాత్ర



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 21 (తరంగాలు):** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎజె.రమేష్ అన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్ల యూనియన్ ఆద్వర్యంలో మంగళవారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయం నుండి జిల్లా కలక్టర్ కార్యాలయం వరకు వెయి మంది ఆశా కార్మికులు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర అనంతరం కలక్టర్ కార్యాలయం ముందు గంట సేపు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా సందర్భంగా జిల్లా అధ్యక్షులు పూనెం ఝాన్సి అధ్యక్షత జరిగిన సభలో జిల్లా కార్యదర్శి ఎజె.రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జరిగిన సమ్మె సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆశా వర్కర్ల టెంట్ల వద్దకు ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రితో సహా మంత్రులంతా వచ్చి వచ్చేది ప్రజాపాలన అని ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ఆశా వర్కర్లు కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 18 వేల రూపాయలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని ఈ హామీని ఈ రోజు వరకు అమలు చేయలేదని అన్నారు. ఈ హామీల అమలు కోసం ఈ సంవత్సర కాలంలో మూడు సార్లు వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేయగా ఫిక్స్ డ్ వేతనం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ప్రమాద భీమా సౌకర్యం కింద 50 లక్షలు రూపాయలు ఇస్తామని హామీలు ఇచ్చారని అన్నారు. వీటి అమలు కోసం ప్రభుత్వం దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాబోయే బడ్జెట్ సమావేశాల్లో 18 వేల రూపాయలు ఫిక్స్ డ్ వేతనంకి నిర్ణయం తీసుకోవాలని లేనియెడల అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు రిలే నిరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి ఉన్న కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పై పని భారం మోపుతున్నదని అన్నారు. వయసు ఎక్కువ అనే పేరుతో ఆశా వర్కర్స్ ని తొలగించడానికి ప్రయత్నించారని ఆ ప్రయత్నాన్ని యూనియన్ గా అడ్డుకున్నామని అన్నారు. అదనపు పని అప్పజెప్పిన ప్రతి సందర్భం లో ప్రభుత్వంతో పోరాడి అదనపు పనిని తగ్గించుకోగలిగామని అన్నారు.ధర్నా సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం అధికారి మోహన్ రావుకి వినతిపత్రం అందజేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెతామని హామీ ఇచ్చారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జిలకర పద్మ, ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, దొడ్డ రవి కుమార్,నబీ, సహాయ కార్యదర్శిలు వీరన్న, సత్య, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, ఆశా వర్కర్స్ యూనియన్జిల్లాఅధ్యక్షురాలు పునేం జాన్సి, కార్యదర్శి ధనలక్ష్మి, ఆశ నాయకులు జయ, రుక్మిణి, విజయలక్ష్మి, సుశీల, సుగుణ, రమణ, చిన్నక్క, తారా దేవి, పద్మ, ఉష తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్మించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి జనవరి21,తరంగాలు** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నూతన క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా గతంలో ప్రారంభించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే నూతన పనులకు సంబంధించి ఇటీవలే ఎండి ని కలిసి తెలపడం జరిగిందని, దీనికి సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పైప్ లైన్లకు సంబంధించి జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయ పరుచుకుంటూ పనులు పూర్తి చేయాలని ఎక్కడా కూడా ప్రజలకి ఇబ్బందులు కలగకుండా వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం ప్రభాకర్ ,మెగా ఇంజనీరింగ్ నుంచి అజయ్ అధికారులు పాల్గొన్నారు.



తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రుల దాతృత్వం








**-ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లక్ష 15 వేల కళావేదిక నిర్మాణం**

**-150 మంది విద్యార్థులకు ప్లేట్ల అందజేత**

**తరంగాలు జనవరి 21 చెన్నారావుపేట**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమ కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు ఒక లక్ష పదిహేను వేల విలువైన కళావేదికను నిర్మించారు. ఇంజనీరింగ్ చదువుతూ సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన కసరబోయిన నాగరాజు జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు కసర బోయిన కట్టయ్య రమాదేవి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కళా వేదిక నిర్మాణం కొరకు కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు భాషు మియా, పరికి మధుకర్ ఇతర సభ్యుల కోరిక మేరకు తమ కుమారుడి జ్ఞాపకాలు చిరకాలం నిలిచిపోవాలని, విద్యార్థులకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో కట్టయ్య రమ దంపతులు కుమారుని కోల్పోయిన బాధలో కూడా మనో నిబ్బరంగావేదిక నిర్మించి ఇవ్వడం చిరస్మరణీయమని హెచ్ఎం తేజావత్ జయప్రశంసించారు. ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణంరాజు మాట్లాడుతూయువత రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ఎంతోమంది విద్యార్థులు దుర్మరణం చెందడం వారి కుటుంబాలు రోడ్డున పడటం విద్యార్థులు మద్యానికి స్మోకింగ్ గుట్కాలు దూరంగా ఉండాలని వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా భావంతో తల్లిదండ్రులు వేదిక నిర్మించడం అందరికీ ఆదర్శప్రాయమని ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు తెలిపారు. కళా వేదిక ప్రారంభ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషు మియా, పరికి మధుకర్, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు పులి దేవేందర్, కసరబోయిన నాగరాజు కుటుంబ సభ్యులు అఖిల, లచ్చమ్మ,రమ, బంధుమిత్రులు, గ్రామస్తులు, యువజన సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025.

**వీధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు ఉన్న క్రీడలలో రాణిస్తున్న పోలీసులు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్.**




**మహబూబాబాద్ బ్యూరో జనవరి 21 (తరంగాలు)**

మహబూబాద్ జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు మహబూబాబాద్ నూతన పోలీస్ మైదానం లో జరుగుతున్న పోలీస్ క్రీడల్లో తోలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హజరయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్బంగా పోలీస్ క్రీడాకారులు కంటిజెంట్స్ నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను నిర్వహించగా, క్రీడలు నిర్వహిస్తున్న మైదానంలో ఎస్పీ యూనిట్ జెండాను ఎగురవేయడంతో పాటు, అకాశంలోకి పావురాలను, బెలూల్లను ఎగురవేయడగా పోలీస్ క్రీడాకారులు తీసుకవచ్చిన క్రీడా జ్యోతిని ఎస్పీ కి అందజేసారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం సందర్బంగా పురుషుల, మహిళలకు ఎర్పాటు చేసిన 100 మీటర్ల పరుగు పోటీలతో పాటు, కబ్బాడి, లాంగ్ జంప్, టెన్నికైట్, క్రికెట్ క్యారెమ్స్ , చెస్, బ్యాట్మింటన్ క్రీడలను ప్రారంభించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణాధికారులను ఎస్పీ అభినందనలు తెలుపుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ క్రీడల్లో సంబంధించిన .ఈ మూడు రోజులు నిర్వహించు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి వుంటుందని. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ప్రతిభ కనబరిచారో ముఖ్యమని. ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుధ్యం పెరగడంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమములో డీఎస్పీలు తిరుపతి రావు,కృష్ణ కిషోర్, శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, మోహన్, శ్రీనివాస్,ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రజాపాలన గ్రామ సభ






**-మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో 3వ వార్డ్ జామండ్లపల్లి గ్రామంలోని ప్రజాపాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్.**

**-నాడు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రేషన్ కార్డు లు నేడు మళ్ళీ కాంగ్రెస్ హయాంలోనే... ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ గారు.**

**మహబూబాబాద్ బ్యూరో జనవరి 21 (తరంగాలు)**

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డ్ జామండ్లపల్లి గ్రామంలో 4 పథకాల మీద నిర్వహించే ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా,ఇస్తామన్నారు.గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12000/- ఇవ్వబోతున్నాము.మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నరు. ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గ్రామ ప్రజలు. అధికారులు.కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఒక రోజు ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు**



**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):**

దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని అందుకు తగ్గట్లుగా విద్యను అభ్యసించాల్సిన అవసరం ఎంతైనా ఉందనుకున్న జిల్లా కలెక్టరే స్వయంగా ఉపాధ్యాయుడిగా మారి పోయారు. విద్యార్దులకు గణిత శాస్త్రంలోని లెక్కలను బ్లాక్ బోర్డుపై వేసి పరిష్కరించి చూపించారు . యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం నమిల ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఎం.హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠాలు భోదించే క్రమాన్ని పరిక్షించారు.ఒక జిల్లా కలెక్టర్ విద్యపై మక్కువతో విద్యార్థులకు పాఠాలు చెప్పి ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబట్టుకోవడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యార్దులే ఉపాద్యాయులైన వేళ అని పాఠశాలలో స్టూడెంట్స్ టీచర్లుగా ఒక రోజు పాఠాలు భోధన చేయడానికి మరో పేరుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు ఒక టీచర్ గా పాఠాలు బోధించి విద్యార్థుల టాలెంట్ ను పరిశీలించడం కలెక్టర్ భాద్యతల నిర్వహణకు నిదర్శనంగా నిలిచింది.

# కాల్వపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ

**-పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**




**ఆలేరు ఆర్సీ, జనవరి 21(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఆర్డీవో కృష్ణా రెడ్డి ,డిఆర్ డివో నాగిరెడ్డిలతో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు. గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నాము. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతోకట్టిస్తామన్నరు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి. ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం. గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు. ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.

# 18వ డివిజన్ కావ్య ఎవెన్యూ కాలనీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ జనవరి 21(తరంగాలు):**

కుత్బుల్లాపూర్ 18వ డివిజన్ కావ్య ఎవెన్యూ కాలనీ నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు 18వ డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరందర్ రెడ్డి ఇతర స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, ఎన్ఎంసీ కార్పొటర్లు, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మరియు కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు మెంబర్లు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## ప్రజా పాలన వీడియో కాన్ఫరెన్స్





**మహబూబాబాద్ బ్యూరో జనవరి 21 ( తరంగాలు)**

ప్రజాపాలన - గ్రామ/వార్డు సభల పురోగతి పై మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి మిగతా ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె .వీరబ్రహ్మ చారి జెడ్పీ సీ.ఈ.ఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు,పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ అధికారి విజయ నిర్మల, పంచాయతీ అధికారి హరిప్రసాద్ కలిసి పాల్గొన్నారు.

## సంవిధాన్ గౌరవ్ అభియాన్ సన్నాహక సమావేశం లో డాక్టర్ వన్నాల వెంకట రమణ



**వరంగల్, 21జనవరి,తరంగాలు :**

రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కార్యాలయంలో జనవరి 21 నుండి జనవరి 26 వరకు బీజేపీ నిర్వహించనున్న సంవిధాన్ గౌరవ్ అభియాన్ సన్నాహక కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణలి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి మో ర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్,మాజీ శాసనసభ్యులు,వన్నాల శ్రీరాములు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా,మాజీ జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి,రఘునాథ్ రెడ్డి,మార్టిన్ లుథర్,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ నేత ధర్మారావు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ**



**హనుమకొండ,21జనవరి,తరంగాలు :**

బీజేపీ రాష్ట్ర క్రమ శిక్షణ చైర్మన్,మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం మార్తినేని ధర్మారావు జన్మదినం సందర్భంగా హనుమకొండలోని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర ఎస్సి మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు - కార్పొరేటర్ శివ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి,విజయ్,వెంకట్రావు,శ్రీనివాస్,రామ్ చందర్,మహేందర్,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా రంగంలో తరంగాలు దినపత్రిక ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**-క్యాలెండర్ ఆవిష్కరణలో కాంగ్రెస్ సేవా దళ్ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్**

**వరంగల్ ప్రతినిధి ,21జనవరి,తరంగాలు :**

పత్రికా రంగంలో తరంగాలు దినపత్రిక ఉన్నత స్థాయికి చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం హనుమకొండలోని కాంగ్రెస్ సేవా దళ్ కార్యాలయంలో తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ సేవా దళ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్భయంగా నిజాయితీతో కూడిన వార్తలను ప్రచురిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని సూచించారు. అనతి కాలంలోనే తరంగాలు దినపత్రిక విభిన్న రీతులలో వార్తలను సేకరించి ప్రజల మన్ననలు పొంది ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి శంకర్ రెడ్డి, క్రాంతిజ్యోతి దినపత్రిక ఎడిటర్ ఐత ప్రవీణ్ కుమార్,వాస్తవం దినపత్రిక వర్ధన్నపేట ఆర్సీ ఇంచార్జ్ సట్ల అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసి తీరుతాం





**-ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు**

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట ప్రతినిధి ,21జనవరి,తరంగాలు :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని నాటి ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాట ప్రకారం నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసి తీరుతామని అందులో భాగంగానే రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని, మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు పై మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో,వర్ధన్నపేట



మున్సిపాలిటీ కేంద్రంలోని 9వ వార్డు యాదవ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన గ్రామ,వార్డు సభల్లో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం వార్డు,గ్రామసభలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఏ ఒక్కరు కూడా అవినీతికి పాల్పడకుండ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య ఉన్న కానీ పథకాలు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు అడిగినట్లైతే తన టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి సమస్యను తెలియజేయాలని,సత్వరమే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు ఆరుణ, కౌన్సిలర్లు మంచాల రామకృష్ణ,తుమ్మల రవీందర్, సమ్మెట సుధీర్ గౌడ్,భూక్యా శ్రీలత, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, ఇల్లంద పంచాయతీ కార్యదర్శి రామారావు,వివిధ శాఖల అధికారులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,టౌన్ అధ్యక్షుడు మైస సురేష్,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఐనవోలు దేవస్థానం కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కాంగ్రెస్ సేవా దళ్ జిల్లా అధ్యక్షులు మోహన్ గౌడ్ పెళ్లిరోజు వేడుకలు






**హనుమకొండ ప్రతినిధి ,21 జనవరి,తరంగాలు :**

కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్-సంధ్య దంపతుల పెళ్లిరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. మంగళవారం హనుమకొండలోని కాంగ్రెస్ సేవా దళ్ జిల్లా అధ్యక్షులు మోహన్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన 29వ పెళ్లిరోజు వేడుకలలో భాగంగా సంధ్య మోహన్ గౌడ్ దంపతులు కుటుంబ సభ్యులు,బంధువుల నడుమ కేక్ కోసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ సంధ్య దంపతులను తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పలువురు గౌడ సంఘం నాయకులు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్,జానీ, బుర్ర శ్యామ్ గౌడ్,మోహన్ గౌడ్ కుమార్తె నకరకంటి నందిని, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**వర్ధన్నపేట ప్రతినిధి ,21జనవరి,తరంగాలు :** పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట టౌన్,మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు 14లక్షల 90వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రైతు భరోస,నూతన రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. మంగళవారం నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం,భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం,గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్,భూక్యా శ్రీలత,వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,టౌన్ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్,మండల మహిళా అధ్యక్షురాలు, ఏఎంసీ డైరెక్టర్ కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్,సీనియర్ నాయకులు మహ్మద్ చోటు,పోశాల వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,కీమా నాయక్,శ్రీపాద సతీష్,నాంపల్లి యాదగిరి,నాంపల్లి రవీందర్, మహిళ నాయకురాలు తీగల సునీత,పాక సుజాత, లింగం రజిత రెడ్డి, తారాభాయి,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చే రీతిలో వార్తలు సేకరిస్తున్న తరంగాలు పత్రిక



**-నిజాయితీ,నిర్భయంగా వార్తలు రాయడంలో దిట్ట తరంగాలు పత్రిక**

**-వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య**

**వర్ధన్నపేట ప్రతినిధి ,21జనవరి,తరంగాలు** నిత్యం ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో తరంగాలు దినపత్రిక ఎడిటర్ గడ్డం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏసీపీ అంబటి నర్సయ్య చేతుల మీదుగా తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తరంగాలు దినపత్రిక వార్తలను ఎప్పటికప్పుడు చేరవేస్తూ ప్రజా సమస్యలు వెలికి తీస్తూ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందన్నారు.ఈ పత్రిక రానున్న రోజుల్లో ప్రజల మద్దతు మరింతగా కూడగట్టుకొని ప్రభుత్వం,ప్రజలు హర్షించేలా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రాంతిజ్యోతి తెలుగు దినపత్రిక ఎడిటర్ ఐత ప్రవీణ్ కుమార్, వాస్తవం దినపత్రిక వర్ధన్నపేట ఆర్సీ ఇంచార్జి సట్ల అనిల్,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేస్తూ,ప్రత్యర్థుల విమర్శలకు సరైన రీతిలో స్పందించే గుణం ఉండాలి

**-మన తలరాతలే కాదు సమాజ హితం కోసం కూడా గీత బోధనలు**

**-సహచర మిత్రునికి గీత సారాంశ బోధన పదాల రూపంలో పంపిన ఆప్త మిత్రుడు శివప్రసాద్**





**వర్ధన్నపేట,21జనవరి,తరంగాలు** భగవద్గీత చెడుపై విజయం ఎన్నటికైనా సాదిస్తుందని ప్రజల విశ్వాసం చొరగొన్న మీరు భవిష్యత్ లో ప్రజల కోసం పనిచేస్తూ,ప్రత్యర్థుల విమర్శలకు సరైన రీతిలో స్పందించే గుణం ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఆయన ఆప్త మిత్రుడు కె శివప్రసాద్ (ఐఏఎస్) భగవద్గీత పుస్తకాన్ని బహుమతిగా అందించారు. తన అనుభవాలను పంచుకుంటూ రాసిన పుస్తకం పంపించారు.ఈ సందర్భంగా సమస్త మానవాళికి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందాలని సర్వమత గ్రంధాల సారాంశం అంత ఒక్కటే అని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. గీతలో ఉన్న ప్రతి అంశం ప్రజల మన్ననలు, అధికారుల సహకారం,నాయకత్వ బాధ్యతలు సమర్ధవంతంగా అమలు చేస్తానని అన్నారు.తనపై ఇంతటి ప్రేమాభిమానాలతో మిత్రుడు కే శివప్రసాద్ తనకు ఈ పుస్తకాన్ని పంపించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.

# నియోజకవర్గ సమస్యలపై జోనల్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం అందజేత

**-నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన పై త క్షణమే తగిన చర్యలు తీసుకోవాలి**

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి 21జనవరి,తరంగాలు** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు అన్ని డివిజన్లలో చాల వరకు రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , అలాగే ఆఫీసులు అన్ని తెరుచుకున్నాయని ట్రాఫిక్ సమస్యలు కూడా పెరిగాయని , ఇళ్లకు ,ఆఫీసులకు చేరుకోవడానికి గంటల తరబడి సమయం పడుతూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు,వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చాలా మంది ఇదే విషయాన్ని మా దృష్టికి తీసుకువచ్చారని కావున తక్షణమే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు.

# ఎల్కతుర్తి ఎస్సైగా ఏ. ప్రవీణ్ కుమార్

**-ఉత్తర్వులు జారీచేసిన వరంగల్ పోలీస్ కమిషనర్**

**-మంగళవారం బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్**




**ఎల్కతుర్తి,21జనవరి,తరంగాలు :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం ఎల్కతుర్తి సబ్ ఇన్స్పెక్టర్ గా ఏ. ప్రవీణ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.గత నెల రోజుల క్రితం ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ రాజ్ కుమార్ బదిలీపై వెళ్లారు.వరంగల్ సిసిఆర్బి నుండి ఎల్కతుర్తి వెకెన్సీలో ప్రవీణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ప్రవీణ్ కుమార్ ఇదే సర్కిల్ ముల్కనూర్ ఎస్ఐగా సేవలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.అసాంఘిక కార్యక్రమాలు,జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని,ఎట్టి పరిస్థితుల్లో రాజీపడే ప్రసక్తి లేదన్నారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది,తదితరులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**






**వరంగల్,21 జనవరి, తరంగాలు:** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ.. వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి,జెడ్పి సీఈఓ రామిరెడ్డి,డిఆర్డీఓ కౌసల్యాదేవి,ఆర్డిఓలు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు చర్యలు

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**




**వరంగల్,21 జనవరి, తరంగాలు:** మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుటకు జిల్లా కేంద్రంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వి హబ్,సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలో మహిళలకు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుటకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఔత్సాహిక మహిళలకు ఆర్థిక స్వలంబన కల్పించేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని ఆన్నారు. జిల్లా కేంద్రంలో వి హబ్ సహకారంతో (స్కిల్ డెవలప్మెంట్ సెంటర్) నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో పర్యాటక, పరిశ్రమలకు సంబంధించి ఔత్సాహిక మహిళల సభ్యులకు పరిశ్రమలు, వ్యాపారాలు, ఎంటర్ప్రెన్యూర్ గా ఎదిగేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. మహిళలకు పిలిగిరి ఆర్ట్, లేస్లు తయారీ, గుర్రపు డెక్కల ద్వారా వస్త్రాల తయారీ, జొన్నల ద్వారా టీ కప్పుల తయారీ తదితరపై శిక్షణ ఇవ్వడానికి ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి,డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి,డిపిఓ కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి,వీ హబ్ సంచాలకులు జాహిద్ అక్తర్ షేక్, సహాయ సంచాలకులు ఊహ,డిపిఎం రేణుక, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వైద్యుల సలహాలను తప్పనిసరిగా పాటించాలి





**-ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు సత్వర సేవలు అందించాలి**
**-ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**వరంగల్ ప్రతినిధి ,21జనవరి,తరంగాలు :** ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా వైద్యులు సూచించే తగు సూచనలు,సలహాలను తప్పనిసరిగా పాటించాలని వరంగల్ డిఎం అండ్ హెచ్ఓ సాంబశివరావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో వరంగల్ డిఎం అండ్ హెచ్ఓ సాంబశివరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బస్తీ దావఖాన గిరి ప్రసాద్ నగర్,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేట, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో వరంగల్ డిఎం అండ్ హెచ్ఓ సాంబశివరావు పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి,సమయపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని ముక్కు కారడం, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్,చర్మ సంబంధిత వ్యాధులు వంటివి ప్రభలే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్,గ్లౌజెస్,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు అందించాలని ఆదేశించారు. సంక్రమిత వ్యాధులు,అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని తెలిపారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని అన్నారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలన్నారు.మహిళా ఆరోగ్య క్లినిక్ ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారని,సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్ సూపటింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి,సిబ్బందితో సమీక్షించి ప్రజలకు అందించవలసిన సేవల గురించి హాస్పిటల్లో సిబ్బంది విధుల గురించి చర్చించి తగిన సేవలు సమయానుకూలంగా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెండ్ డాక్టర్ రామ్మూర్తి,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్,ఏరియా హాస్పిటల్ వైద్యాధికారులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ,,డెమో అనిల్ కుమార్, ఏరియా హాస్పిటల్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు లేవనెత్తడంలో తరంగాలు దినపత్రిక పాత్ర కీలకం

**-సమాజంలో మీడియా పాత్ర కీలకం**
**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ**
**-బీజేపీ శ్రేణుల మధ్య తరంగాలు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ**



**వరంగల్ ప్రతినిధి ,21జనవరి,తరంగాలు :** ప్రజా సమస్యలను లేవనెత్తడంలో తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక పాత్ర కీలకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. మంగళవారం వరంగల్ లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ,బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజా సమస్యల పట్ల అనునిత్యం పోరాటాలు చేస్తూ,ప్రజా సమస్యలు వెలికి తీసి,వార్తల ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చూస్తారని ప్రశంసించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడంలో దినపత్రికలు కీలక పాత్ర వహిస్తాయని వాఖ్యానించారు.తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక ప్రజలకు ఎంతో చేరువ అవుతూ, అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తరంగాలు దినపత్రిక ఎడిటర్ గడ్డం నాగరాజు గౌడ్,క్రాంతిజ్యోతి దినపత్రిక ఎడిటర్ ఐత ప్రవీణ్ కుమార్, వాస్తవం దినపత్రిక ఆర్సీ ఇంచార్జ్ సట్ల అనిల్,బీజేపీ వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, బీజేపీ నాయకులు బన్న ప్రభాకర్,జలగం రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





**వరంగల్ ,21జనవరి,తరంగాలు :** అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై మంగళవారం నల్లబెల్లి మండలం రెలకుంట, అర్షనపల్లి లో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పి సీఈవో రాంరెడ్డిగార్లు పాల్గొని ప్రజల సమక్షంలోగ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది నిరంతర ప్రక్రియ,జాబితాలో పేరు నమోదు కానివారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలే కాకుండా గ్రామ సమస్యలపై దరఖాస్తు చేసినట్లయితే అట్టి దరఖాస్తులు కూడా స్వీకరించి రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు.ఏదైనా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుట కృషి చేస్తానని పేర్కొన్నారు.నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించగా అక్కడ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణానికి సమీపంలో కిరాణా షాపు వలన ఇబ్బందికరంగా పరిస్థితులను ఎదుర్కొంటున్నామని విజ్ఞప్తి చేయగా అందుకు సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. అనంతరం నర్సంపేట లోని ముదిరాజ్ మండలం సర్వపురం వార్డు మెంబర్ 6 లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ లో ప్రజల సమస్యల పై ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, రేషన్ కార్డుల పై సర్వే నిర్వహించిన తీరును పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల తహశీల్దార్ కృష్ణా, మండల ప్రత్యేక అధికారి సీపీఓ గోవిందరాజన్, నర్సంపేట ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జోనా,సర్పంచ్ శ్రీదేవి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, పంచాయితీ సెక్రటరీ లు,వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.